సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 130 | ఆదివారం | 14.09.2025



## ఎయిడెడ్ టీచర్ల డీఏ బిల్లు

# అక్షరాల కోటి

3

### వరంగల్‌లో జీవోకు విరుద్ధంగా క్లైమ్

- ట్రెజరీలోనూ బిల్లుకు అనుమతి.. టోకెన్ నంబర్ల జారీ
- చిరకు ఈ కుబేర్‌లో తిరస్కారం
- ప్రశ్నార్థకంగా మారిన వరంగల్ డీఈఓ కార్యాలయం వ్యవహారం



4

## విద్యార్థుల భవిత కోసం

# 'దిక్సూచి'

విద్యాభివృద్ధిపై కలెక్టర్ స్పెషల్ ఫోకస్



## ఉత్సాహంగా ప్రారంభమైన

# బొడ్డెమ్మ పండుగ

4

## కడియం శ్రీహరికి

# సిగ్గుందా!

## నువ్వు ఏ పార్టీలో ఉన్నావ్?

- రూ.200 కోట్లకు అమ్ముడు పోయావ్..
- నా నోటికాడి బుక్కను, ఇందిర కంచాన్ని లాక్కున్నవ్..
- ముక్కు నేలకు రాసి.. కేసీఆర్‌ను కలువు
- కడియంపై నిప్పులు చెరిగిన మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య

'కడియం శ్రీహరి.. నీకు చీమునెత్తురు ఉంటే.. వరంగల్ పౌరుషం ఉంటే.. నువ్వు మగాడివైతే.. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్..' అంటూ మాజీ డిప్యూటీ సీఎం, బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మరోసారి ఫైర్ అయ్యారు. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలో రాజయ్య శనివారం మీడియాతో మాట్లాడారు.



2 లో

SRIRAMA TRANSPORT
TRUSTED GOODS CARRIER - ON TIME, EVERY TIME
Kemidi Ramesh
9849146698
OUR SERVICES
All Goods Vehicle
Mini Goods Carrier
24x7 Transport Service
House Shifting, Packers & Movers

# కడియం శ్రీహరికి సిగ్గుందా..!

- నువ్వు ఏ పార్టీలో ఉన్నావ్?
- రూ.200 కోట్లకు అమ్ముడు పోయావ్..
- నా నోటికాడి బుక్కను, ఇందిర కంచాన్ని లాక్కున్నవ్..
- ముక్కు నేలకు రాసి.. కేసీఆర్‌ను కలువు
- కడియంపై నిప్పులు చెరిగిన మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య




**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

'కడియం శ్రీహరి.. చీమునెత్తురు ఉంటే.. వరంగల్ పౌరుషం ఉంటే.. నువ్వు మగాడివైతే.. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్..' అంటూ మాజీ డిప్యూటీ సీఎం, బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మరోసారి ఫైర్ అయ్యారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలల్లో ఎనిమిది మంది లిఖిత పూర్వకంగా నిస్సిగ్గుగా మేం ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం.. అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రిని కలిసామని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. కానీ.. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాత్రం సిగ్గుశరం లేకుండా ఈ రోజు వరకు ఎక్కడ ఉన్నాడో చెప్పడం లేదని మండిపడ్డారు. ఇప్పటికే అప్రూవర్‌గా మారినవ్.. ఆయన కార్యకర్తలు కూడా కడియంను అసహ్యించుకుంటున్నారని, రాజీనామా చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నా.. సిగ్గుశరం లేకుండా ఆయన ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ జిల్లా లింగాల ఘనపురం మండల కేంద్రంలో శనివారం రాజయ్య మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కడియం శ్రీహరి ఏ పార్టీ ఉన్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే.. ఒప్పుకుని ముక్కు నేలకు రాయి.. కేసీఆర్‌ను కలవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గెలిచిన తాను తెల్లారిలేస్తే కేసీఆర్‌ను, కేటీఆర్, హరీశ్‌రావును తిడుతున్నాడని మండిపడ్డారు. అసలు ఏ ముఖం పెట్టుకుని ఘన్‌పూర్ నియోజకవర్గంలో తిరుగుతున్నాడని ప్రశ్నించారు. ఎన్నికల ముందు తన నాటికాడి బుక్కను లాక్కున్న కడియం గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఇందిర కంచాన్ని గుంజుకున్నాడని ఆరోపించారు. 'ఒకవేళ నువ్వు తీసుకున్న నిర్ణయం కరెక్టు అయితే.. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్.. నువ్వు నీ బిడ్డ కోసం కాంగ్రెస్ పార్టీలోకి పోయినవ్.. రెండు వందల కోట్లకు అమ్ముడుపోయినవ్..' అంటూ ఆరోపించారు. 'నీకు ఏమాత్రం రోషం ఉన్నా.. పౌరుషం ఉన్నా.. వెంటనే నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి..' అని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పీకర్ వెంటనే కడియం శ్రీహరి మీద చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో స్పీకర్‌ను కూడా న్యాయస్థానానికి లాగుతామని రాజయ్య హెచ్చరించారు.

## వేయిస్తంభాల ఆలయ ప్రాగణంలోనే

# దుర్గాదేవి నవరాత్రులు

**హనుమకొండ, మన చౌరాస్తా :** హన్మకొండలోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో సెప్టెంబర్22 నుండి వచ్చే నెల 02 తేదీ వరకు ఎంతో వైభవంగా నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అనుమతి కోరారు. ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు వేయి స్తంభాల ఆలయంలోనే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్టచడంతో పాటు ప్రత్యేకంగా రాత్రి 9 గంటల వరకు దర్శనాలకు అదనపు సమయాన్ని కల్పించాలని పురావస్తు శాఖ అధికారులను ఎంపీ కోరారు. ఈ మేరకు ఎంపీ డా. కడియం కావ్య గారి అభ్యర్థన పట్ల వెంటనే స్పందించిన పురావస్తు శాఖ అధికారులు, ఈ ఏడాది ముందస్తుగానే అనుమతులు ఇచ్చారు. ఈ అనుమతితో భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకుంటూ, పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీ కోరారు.



# మాణిక్యపూర్‌లో ఆరోగ్య శిబిరం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మాణిక్యపూర్ గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న గ్రామస్థులకు మలేరియా, డెంగీ పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చిన వైద్యులు ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, శుభ్రమైన నీటిని తాగాలని, ఇంట్లో వండిన ఆహారాన్ని తీసుకోవాలని అవగాహన కల్పించారు. డెంగీ వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులు తీవ్రమైనవని, దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ రహమాన్, డాక్టర్ రుబీనా, సూపర్‌వైజర్ మోహన్, ఏఎన్ఎం రఫత్ మరియు ఆశా కార్యకర్తలు లక్ష్మి, భాగ్య పాల్గొన్నారు.

# తండా నుంచి మలేషియాకు..

- అశోక్ కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్

**హనుమకొండ, మన చౌరాస్తా :** మారుమూల తండా నుంచి మలేషియాకు వెళ్తున్న గుగులోతు అశోక్ కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అజీజ్ ఖాన్ అన్నారు. శనివారం హనుమకొండ జేఎన్ఎస్ లో జిల్లా క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు వెళుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీజ్ ఖాన్ హాజరై మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మారుమూల తండా రతిరాం తండాలో జన్మించిన అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడా కోచ్ గా అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. అలాగే క్రీడలో అత్యున్నతస్థాయి వరంగల్ నిట్ నుంచి ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ దగ్గర పీహెచ్ డీ చేయడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలోనే మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు వెళ్తున్నారని చెప్పారు. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో క్రీడా స్టేడియాలు అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ హనుమకొండ డివైఎస్ఓ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ కు వెళ్లడం ఆనందదాయకమన్నారు. రెజ్లింగ్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడా వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా సంఘాలు, కోచ్ లు అశోక్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లిల్లీ ఫ్రాన్సిస్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రాజలింగం, వివిధ క్రీడా అసోసియేషన్ల సభ్యులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.







# క్రీడారంగానికి పెద్దపీట

- స్టేట్ ఖోఖో అసోసియేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం జఫర్‌ఘడ్ మండలం కోనూరులో 44వ సబ్ జూనియర్ ఇంటర్ షిప్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జంగా మాట్లాడారు. పదేళ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు మొండి చేయి చూపిందని, సొంత నిధులు కోట్ల రూపాయలతో క్రీడా రంగాన్ని ప్రోత్సహించానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎవరు ఊహించని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే కాక బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి క్రీడాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ఇక్కడి క్రీడాకారులకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని, క్రీడా రంగంలో తెలంగాణను అగ్రభాగాన నేలపాలని అన్నారు. అదేవిధంగా గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. తల్లితండ్రులు కూడా చదువుతోపాటు తమ పిల్లల్ని క్రీడల్లో ప్రోత్సహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పెద్ద ఎత్తున తరలివచ్చిన క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.




# భూ నిర్వాసితులతో కలెక్టర్ మీటింగ్

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన గాడిపెల్లి గ్రామ భూనిర్వాసితులతో ఏర్పాటు చేసిన ఆర్ఎన్ఆర్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ ఆర్ ఎన్ ఆర్ సమీక్షలో లో ఇండ్లు కోల్పోయినా 12 మంది భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇండ్లు కోల్పోయిన వారి సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ సమీక్ష చేపట్టారు. ఆర్ ఎన్ ఆర్ సమీక్షలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసీల్దార్‌శ్రీకాంత్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత సిబ్బంది, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ టీచర్ల డీఏ బిల్లు అక్షరాల కోటి

**మన చౌరాస్తా, ప్రత్యేక ప్రతినిధి :**

- వరంగల్‌లో జీవోకు విరుద్ధంగా క్లైమ్
- ట్రెజరీలోనూ బిల్లుకు అనుమతి
- టోకెన్ నంబర్ల జారీ
- చిరకు ఈ కుబేర్‌లో తిరస్కారం
- ప్రశ్నార్ధకంగా మారిన వరంగల్ డీఈఓ కార్యాలయం వ్యవహారం




తెలంగాణలోని 33 జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా వరంగల్ లోని ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఏక మొత్తంగా డిఏ ఏరియర్స్ ను క్లెయిమ్ చేయగా అట్టి మొత్తాన్ని వరంగల్ డీఈఓ కార్యాలయం ఆమోదించి చెల్లింపుల కోసం ఖజానా కార్యాలయంలో సమర్పించడం విస్తు గొల్పుతుంది. అంతేకాకుండా జీవోకు విరుద్ధంగా క్లెయిమ్ చేయబడిన బిల్లులను వెంటనే తిరస్కరించాల్సిన ఖజానా కార్యాలయం అధికారులు సైతం బిల్లు కు సమ్మతి తెలిపి టోకెన్ నంబర్లను జారీ చేయడం మరింత ఆశ్చర్యకరంగా ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో డీడీవో హోదాలో ఎయిడెడ్ టీచర్ల డిఏ ఏరియర్స్ బిల్లును క్లెయిమ్ చేసిన వరంగల్ మాజీ డీఈవో జ్ఞానేశ్వర్ వ్యవహార శైలి సందేహాస్పదంగా ఉంది. అత్యంత వివాదాస్పదుడిగా పేరు పొంది అనేక ఆరోపణల కారణంగా ఇటీవల ఆయన వరంగల్ డీఈవో పదవి నుండి తొలగించబడి ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ గా నిర్మల్ జిల్లాకు బదిలీ కాబడినారు.

## ఇక వివరాల్లోకి వెళితే...

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 120 ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు డిఏను 22.75 శాతం నుండి 26.39 శాతానికి పెంచుతూ తేదీ:30 అక్టోబర్ 2024 రోజున ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఎ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు సైతం వర్తిస్తుంది. అయితే ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో నవంబర్ 2024 మాసం నుండి నగదుగాను మరియు జూలై 2022 నుండి రావలసిన బకాయిలను 17 వాయిదాల్లో ప్రతి నెల ఒక కిస్తీ చొప్పున చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. జీపీఎఫ్ ఖాతాలు లేని ఉద్యోగులకు ప్రతినెల ఒక కిస్తీ చొప్పున 17 వాయిదాలలో పెరిగిన డిఎను చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా ఉన్నప్పటికీ, వరంగల్ జిల్లాలో జీపీఎఫ్ ఖాతాలు లేని సుమారు 200 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మాత్రం ఒకేసారి అన్ని వాయిదాల మొత్తాన్ని బిల్లులో క్లెయిమ్ చేయడం విస్మయానికి గురి చేస్తుంది. డిడిఓ హోదాలో వరంగల్ మాజీ డీఈవో జ్ఞానేశ్వర్ జీవో కు విరుద్ధంగా ఏక మొత్తంలో డిఎ క్లెయిమ్ చేసిన వ్యవహారంపై విస్తృతంగా చర్చ నడుస్తుంది. సుమారు 200 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించిన పెరిగిన డిఏను హైస్కూల్, పిఎస్, ఓఎస్ లకు వేరువేరుగా మూడు బిల్లులు చేసి ట్రెజరీ కార్యాలయంలో మంజూరు కోసం డీఈఓ జ్ఞానేశ్వర్ సమర్పించారు. జీవో నిబంధనలకు విరుద్ధంగా డీఈవో కార్యాలయం అడ్డగోలుగా చేసిన బిల్లులను ఏ మాత్రం స్క్రూటీని చేయకుండా ట్రెజరీ అధికారులు సైతం పాస్ చసి టోకెన్ నెంబర్లు జారీ చేశారు.

## ఎవరికి ఎంతంటే..

హైస్కూల్లో పనిచేసే ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 2524370863 టోకెన్ నెంబర్ ద్వారా రూ.87,18,730, ప్రాథమిక పాఠశాలల ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 2524370747 టోకెన్ నెంబర్ ద్వారా రూ.30,39,870, ఓరియంటల్ స్కూల్ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 2524371149 టోకెన్ నెంబర్ ద్వారా రూ.3,37,832 ట్రెజరీ అధికారులు శాంక్షన్ చేసి ఈ కుబేరుకు సబ్మిట్ చేశారు. అయితే ప్రభుత్వ జీవో కు తూట్లు పొడిచి జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు అనుచిత ఆర్థిక ప్రయోజనం చేసిన విషయం బయటకు పొక్కడంతో పలు ప్రజా, ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయి. అంతేకాకుండా ఈ అడ్డగోలుతనంపై స్థానికంగా ఓ పత్రిక సైతం వార్తను ప్రచురించడంతో అప్రమత్తమైన ఖజానా శాఖ ఉన్నతాధికారులు టోకెన్ నెంబర్ సైతం జారీ అయిన బిల్లులను ఇటీవల రిజెక్ట్ చేశారు.

వరంగల్ డీఈవో కార్యాలయం కేంద్రంగా జరిగిన ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే గతంలో సైతం ఇలాంటి ఆర్థిక అక్రమాలకు ఇంకా ఏమైనా పాల్పడి ఉంటారా? అనేది అనుమానంగా ఉంది. డీఈఓ కార్యాలయం, ఖజానా అధికారులను క్షుణ్ణంగా విచారించి నిగ్గు తేల్చకపోతే కోట్లాది ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది.

## రెంటికి చెడిన రేవడిలా..

ప్రస్తుతం వరంగల్ జిల్లాలోని ఎయిడెడ్ టీచర్ల పరిస్థితి త్రిశంకు స్వర్గంలా మారింది. సాధారణ పద్ధతిలో బిల్లు సమర్పిస్తే పెరిగిన డిఏ ఇప్పటివరకు కొన్ని కిస్తీలయినా లభించి ఉండేది. అత్యాశకు పోయి నిబంధనలకు విరుద్ధంగా ఏక మొత్తంలో బిల్లు సమర్పించి, తిరస్కరించబడిన కారణంగా పెరిగిన డిఎ వాయిదాలు పొందలేకపోతున్నారు. వారి పరిస్థితి రెంటికి చెడిన రేవడిలా తయారైంది.

డీఈఓ కార్యాలయం ప్రలోభాలు, ఎయిడెడ్ ఉపాధ్యాయుల అత్యాశ కారణంగా కనీసం ఇప్పటివరకు ప్రతి నెలా చెల్లింపబడవలసిన పెరిగిన డిఏకు సైతం వారు నోచుకోవడం లేదు.

ఏదిఏమైనప్పటికీ ఆర్థిక వ్యవహారాల్లో చిన్న తప్పిదాలకు సైతం పెద్ద శిక్షను విధించే ప్రభుత్వ యంత్రాంగం, వరంగల్ డీఈఓ కార్యాలయం, ఖజానా శాఖ అధికారులు పాల్పడిన తప్పిదంపై అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ తో విచారణ చేయాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ డిమాండ్ చేస్తుంది.



# ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి చిల్లా వద్ద ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం యాకుబ్ షా వలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామపట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఊరేగింపుతో సందల్ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ ఇక్కడ ఎవరు ఏం కోరికల కోరుకున్న నెరవేరుతాయన్నారు. అందుకే ఈ యొక్క దర్గాకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఇక్కడ కులమతాలకతీతంగా భక్తులు దర్శించుకుంటారని తెలిపరాఉ. మత సామరస్యం వెల్లువిరిసేలా జరిగి వేడుకల్లో దాదాపు వెయ్యి మందికి పైగా భక్తులు పాల్గొన్నారని తెలిపారు.

# డీఎంహెచ్‌వో డాక్టర్ హరీష్ రాజ్ సేవలు అభినందనీయం

**వరంగల్, మన చౌరాస్తా :** మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా వరంగల్ లోని నాని గార్డెన్ లో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ డాక్టర్ హరీష్ రాజ్ తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లాలలో వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా అందించిన సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. అనంతరం డాక్టర్.హరీష్ రాజ్ పద్మ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా అధ్యక్షుడు జన్ను కోర్నల్, నర్సింగ్ ఆఫీసర్లు సబిత, స్వప్న, ఏఎన్ఎంలు గీత, మంజుల, శైలజ, శ్వేత పాల్గొన్నారు.






# సీపీఎం కార్యకర్తల సమావేశం

**కొమరవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం మర్రిముస్త్యాల గ్రామ సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 16న బైరాన్‌పల్లిలోలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జరిగే బహిరంగ సభకు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరవుతున్నందున మర్రిముస్త్యాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాలని కోరారు.



# గానుగపహాడ్ గ్రామస్తుల ధర్నా

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ నుంచి హుస్నాబాద్ వెళ్లే దారిలో గానుగుపహాడ్ వద్ద ఆగిన బ్రిడ్జిని పూర్తి చేయాలని గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. శనివారం దడిగ సందీప్ ఆధ్వర్యంలో గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోకు సంఘీభావం తెలిపిన గానుగుపహాడ్, చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ కలెక్టర్, ప్రభుత్వం మొద్దు నిద్ర వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. తాత్కాలికంగా వేసిన రోడ్డు మీద ఇటీవల గూగుల్ మ్యాప్ పెట్టుకొని వచ్చిన కార్ కల్వర్టులో పడిపోయిందని, తరువాత లారీ పడిపోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కొర్ర కాల్ రామ్, రైతులు, యువకులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా నరేందర్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 24 ఏళ్లుగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీకి శనివారం నూతనంగా ఎన్నికలు నిర్వహించారు. ముల్కనూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవాధ్యక్షులు మాడుగుల ఈశ్వరయ్య తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా మాడుగుల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా దాట్ల రాజు, కోశాధికారిగా బొల్లంపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షుడిగా బోయిని శ్రీనివాస్ ను సభ్యులు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో భక్తితో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాల విజయానికి దాతలు, గ్రామస్థులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎల్తూరి ప్రభాకర్, మాడుగుల రమేష్, బొల్లంపల్లి రమేష్, మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల మంకయ్య, శ్రీనివాస్, గొర్రె సదానందం, మాడుగుల ధర్మేందర్, కొట్టే రాజేష్ పాల్గొన్నారు.








# విద్యార్థుల భవిత కోసం 'దిక్సూచి'

- **రోజూ 30 నిముషాలు స్పెషల్ క్లాస్**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ, మన చౌరాస్తా :** విద్య అంటే కేవలం పాఠ్యాంశాల బోధన ఒక్కటే కాదని, మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యార్థుల కెరీర్ కి అవసరమయ్యే వివిధ అంశాల్లో పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పిస్తేనే అది సమగ్రమైన విద్య అవుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇందుకు దిక్సూచి అనే కార్యాచరణను రూపొందించి, విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధాన్యాత అంశాల్లో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు, ప్రతీ రోజు ఒక్కో టాపిక్ పైన అరగంట సేపు ఈ దిక్సూచి పిరియడ్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నరన్నారు. దిక్సూచిలో పొందుపరిచిన అంశాల వివరాలు కలెక్టర్ మాటల్లోనే.. 'విద్యార్థులకు భవిష్యత్తు లో ఉపయోగపడే నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే పరిచయం చేస్తేనే అది నిజమైన విద్య అవుతుంది. అందుకే "దిక్సూచి" కార్యక్రమాన్ని రూపొందించి దీని ద్వారా విద్యార్థుల కేరిర్ కి అవసరమైన అనేక రంగాలపై అవగాహన కల్పిస్తున్నాం. విద్యా, జ్ఞాన నైపుణ్యాలు, వ్యక్తిగత అభివృద్ధి నైపుణ్యాలు, పౌర, నైతిక నైపుణ్యాలు, సామాజిక నైపుణ్యాలు, కెరీర్, వృత్తి నైపుణ్యాలు, శారీరక ఆరోగ్య నైపుణ్యాలు, సాంకేతిక, ఆధునిక నైపుణ్యాలపై వివరనాత్మక పరిజ్ఞానాన్ని(వీడియో, ఆడియో, పిడిఎఫ్) పెందిస్తున్నాం.. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం దిక్సూచి లాంటి ఒక మార్గదర్శకాన్ని రూపొందించి.. ప్రతిరోజు దానికోసం ప్రత్యేకంగా ఒక పిరియడ్‌ను కేటాయించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపడేలా కృషి చేస్తున్నాం..' అని తెలిపారు.

# సీఎంను కలిసిన బీసీ కమిషన్ సభ్యులు



**జనగామ, మన చౌరాస్తా :** బీసీ కమిషన్ నియమించి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఆ కమిషన్ సభ్యులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, రంగు బాలలక్ష్మి సీఎంను శాలవువా సత్కరించారు. ఏడాది కాలంలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, తదితర అంశాలపై చర్చించారు. ప్రత్యేకంగా కులగణన, బీసీలకు 42 శాంతం రిజర్వేషన్ గురించి చర్చించారు. కులగణన జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం, ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని విజయవంతంగా తెలంగాణలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. భువనగిరి ఎంపీ కిరిణ్ కుమార్ రెడ్డి కూడా కమిషన్ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బాధితుడికి ఆర్థిక సాయం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్ కొద్ది రోజుల కింద అనారోగ్యంతో బాధపడుతూ ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పడమటి కేశ్వాపూర్ సర్పంచ్ గిద్దెల రమేష్ ఆర్వీఎం ఆసుపత్రికి వెళ్లి నరేష్ ను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. నరేష్ ధైర్యంగా ఉండాలని అధైర్య పడద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# మానవ సంబంధాలను రక్షించుకోవాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** నేటి ఆధునిక సమాజంలో మానవ సంబంధాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ప్రముఖ రీడర్ టీచర్ సుమిత్రాదేవి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా "భవిష్యత్తు స్వప్నం" పేరుతో విద్యార్థులకు సృజనాత్మకమైన సందేశాన్ని అందించారు. జీవితం ఒక ప్రవాహంలాంటిదని, కష్టాలను ఎదుర్కొంటూ మానవ సంబంధాల విలువను అర్థం చేసుకున్నప్పుడే భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని అన్నారు. విద్యార్థి దశ నుంచే పాజిటివ్ ఆలోచనలు చేసుకుంటూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, కళాశాల కార్యదర్శి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ప్రారంభమైన

# బొడ్డెమ్మ పండుగ

- **బాలికల సంస్కృతి సంబరం..**
- **గ్రామాల్లో పూజలు, ఆటలు**

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని 23 గ్రామాల్లో శనివారం నుంచి బొడ్డెమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ మహిళా సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగిన ఈ వేడుక బాలికల సంస్కృతి, ఆనందానికి ప్రతీకగా గ్రామాలన్నింటినీ ఉత్సాహంగా మార్చింది. బతుకమ్మకు ముందుగా జరిగే ఈ వేడుక పెళ్లికాని యువతులు, బాలికలు కలిసి ఆడుకునే ఆటల పండుగగా విశేషంగా ప్రాధాన్యత పొందింది. భాద్రపద శుద్ధ సప్తమి రోజున ప్రారంభమైన ఈ వేడుకలు అమావాస్య వరకు మొత్తం తొమ్మిది రోజుల పాటు జరుగుతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 13న మొదలై సెప్టెంబర్ 21 వరకు గ్రామాలలో పూజలు, ఆటపాటలు, సంబరాలతో ఉల్లాసంగా కొనసాగనున్నాయి. ప్రతి గ్రామంలో ఉదయం నుంచే బాలికలు ఉత్సాహంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. చెక్క పీటపై పుట్టమన్ను, చెరువు మట్టిని ఉపయోగించి ఐదు సోపానాల వరకు వలయాకారంగా పేర్చి, ఇంటి ముందర ఎర్ర మన్నుతో అలికారు చేశారు. అనంతరం బియ్యపు పిండితో ముగ్గులు వేసి, పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించి గౌరమ్మను ప్రతిష్టించారు. స్థానిక సంప్రదాయాన్ని పాటిస్తూ అమ్మాయిలు కలిసి పూజలు నిర్వహించారు. సాయంత్రానికి గ్రామమంతా కదిలినట్టుగా మారింది. పెళ్లికాని అమ్మాయిలు, చిన్నారులు సమీప దేవాలయాల ముందు లేదా ఇంటి ఆవరణలో చేరి, తాళాలు, చప్పట్లు, పాటలతో వలయంగా తిరుగుతూ సంబరంగా బొడ్డెమ్మను జరుపుకుంటున్నారు. "బొడ్డెమ్మ బొడ్డెమ్మ, కోల్ బిడ్డలెందరే కోల్ ఎందరే కోల్..." వంటి జానపద గీతాలను లయబద్ధంగా పాడుతూ ఆనందంగా ఆటలలో పాల్గొంటున్నారు. ప్రతి ఊరులో బాలికల నవ్వులు, చప్పట్లు, పాటలతో గ్రామ వాతావరణం పండగ శ్రావ్యంగా మారింది. తొమ్మిది రోజుల పాటు ఆటలు, పాటలు, పూజలతో జరిపిన తర్వాత అమావాస్య రోజు చెరువులో బొడ్డెమ్మను నిమజ్జనం చేసి, అనంతరం బతుకమ్మను పేర్చుకునే కార్యక్రమంతో వేడుకల ముగింపు పొందుతుంది. ఇది కేవలం పండుగ కాదు – గ్రామీణ బాలికల మధ్య స్నేహాన్ని పెంచే, సంప్రదాయాన్ని పరిరక్షించే, ఆనందాన్ని పంచే సంస్కృతి సమ్మేళనం.